క్లుప్తంగా

దళిత నాయకులతో ఆత్మీయ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

వీరవాసరం: బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ వైఎస్సార్ సీపీ అని నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల తెలిపారు. వీరవాసరంలో రాత్రి నిర్వహించిన దళిత నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొని సోమవారం ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం వారి సంక్షేమానికి కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. నరసాపురం పార్లమెంటు చరిత్రలోనే ఒక బీసీ మహిళను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతల జ్ఞాన సుందరరాజు, మానుకొండ ప్రదీప్ కుమార్, గెడ్డం భారతి, చికిలే మంగతాయారు ,గెడ్డం భాస్కరరావు , కాటం స్టాన్లీరారాజు, కడలి ధర్మారావు, గూడూరు ఓంకారం, గోడి షణ్ముఖరావు, బొంతు రమేష్, చిక్కాల రాజు, వేంపల్లి నరసింహమూర్తి, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

లెనిన్‌కు ఘన నివాళి


లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: విప్లవోద్యమం ద్వారా రష్యాలో తొలి శ్రామిక రాజ్యాన్ని స్థాపించిన గొప్ప సోషలిస్ట్ విప్లవకారుడు లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. లెనిన్ 154వ జయంతి సందర్భంగా సోమవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీమారావు మాట్లాడుతూ లెనిన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, తిరుమాని కామేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తా


శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలుపుతున్న శ్రీనివాస రెడ్డి

పెనుగొండ: పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం గ్రామానికి చెందిన ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి(శ్రీమంతుడు) మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలసి మద్దతు ప్రకటించారు. సోమవారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును, నరేష్ రాజులను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ విజయానికి తనవంతు సహకారం పూర్తి స్థాయిలో అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ నెల 24న నత్తారామేశ్వరంలో జరగబోయే విస్తృత ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజార్టీకికృషి చేస్తానన్నారు.

పాస్టర్ల ప్రార్థనలు

పెనుగొండ: వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విజయం సాధించాలని కాంక్షిస్తూ నియోజకవర్గ పాస్టర్ల ప్రతినిధులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం తూర్పుపాలెంలో జరిగిన కార్యక్రమంలో నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజలకు పారదర్శకం సంక్షేమం అందించడం కోసం దేవుని కృప ఎల్లపూడి శ్రీరంగనాథరాజుపై ఉండి విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు మండలాలకు చెందిన పాస్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి పదవీ విరమణ సత్కారం

నరసాపురం రూరల్: ప్రతి ఒక్కరూ చేసే వృత్తిపై అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, మాజీ ఎంపీపీ కొండేటి రామకృష్ణలు అన్నారు. నరసాపురం మండలంలోని కాపులకొడప జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరా వెంకట సత్యవాణి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, మాజీ ఎంపీపీ కొండేటి రామకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు తదితరులు మాట్లాడుతూ సత్యవాణి సేవలను కొనియాడారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చక్రధరరావు, సునీల్, ఐజాక్, ప్రధానోపాధ్యాయులు బాలనాగమణి, ప్రభావతి, కోలపర్తి శ్రీనివాస్, పులఖండం శ్రీనివాస్, చామకూరి రాంబాబు, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి పరుగులు


సమావేశంలో మాట్లాడుతున్న, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



గొల్లవానితిప్పలో ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

- అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: నియోజవర్గ ప్రజలు అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో సోమవారం సాయంత్రం జరిగిన రజకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నాడు నేడు కూడా తాను రజకుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేశానని గుర్తు చేశారు. కుల, మత రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఇందులో భాగంగా నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్య ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి రిజిస్ట్రేషన్ పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. అదే మాదిరిగా భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు మరో అవకాశాన్ని ప్రజలు తనకు అఖండ మెజార్టీతో ఇవ్వాలని ఆయన కోరారు. అదే మాదిరిగా నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, కొట్టాడా యేసు, కొట్టాడ సత్యనారాయణ, మురపాక రమేష్ గూడూరి రాధాకృష్ణ, చల్లబోయిన సూర్యప్రకాష్, వాసర్ల ప్రవీణ్, సింహాచలం, వేగేష్న కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

భీమవరం అర్బన్: 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజా సంకల్పయాత్ర ద్వారా ఇడుపుల పాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 3468 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల సమస్యలు తెలుసుకుని అధికారం చేపట్టగానే గత 58 నెలల్లో 99.5 శాతం హామీలు అమలు చేశారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతి అక్రమాలకు తావు లేకుండా డీబీటీ ద్వారా రూ. 3 లక్షల కోట్లు ఖాతాల్లో జమ చేశారన్నారు. దీంతో ప్రతి కుటుంబం ఆర్థికంగా పుంజుకుందన్నారు. చంద్రబాబు 2014లో నెరవేరని సుమారు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. దీంతో డ్వాక్రా మహిళలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2019లో చంద్రబాబుకు 23 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అన్ని హామీలు అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ వస్తేనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దామన్నారు. నియోజకవర్గంలో 15 వేల మంది పేదలకు సొంతింటి కల నెరవేర్చామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు 5 చోట్ల అండర్ టన్నెల్స్ నిర్మించి సమస్య పరిష్కరించామన్నారు. అంతేకాకుండా రూ. 100 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైయినేజీ వ్యవస్థ మెరుగు పరచడం, అవసరమైన ఓహెచ్‌ఆర్ ట్యాంకులు నిర్మించామన్నారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందజేశారని తెలిపారు. నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా తనను, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వాసు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మోటుపల్లి గంగాధర్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల, పట్టణ అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, తోట బోగయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, చినిమిల్లి వెంకట్రాయుడు, కొప్పర్తి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, సర్పంచ్ చిల్లే వెంకటేష్, నామన మహేష్, గుద్దటి వెంకట రామారావు, తిరుమాని ధనంజయ రాజు, చినిమిల్లి నాగన్న, అభిరుచి రఘురాజు, కొప్పర్తి వీర రాఘవులు, గంటా సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న ప్రవీణ్ ఆదిత్య

ఉండి: ఎన్నికల కమిషన్ అందిస్తున్న హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సీవీ ప్రవీణ్ ఆదిత్య కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశ హాల్‌లో నియోజకవర్గంలోని నాలుగు మండలాల రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, డీటీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 85 ఏళ్లు నిండిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ ఉన్న దివ్యాంగులు తమ ఓటు హక్కును ఇంటివద్దనే వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. వారు కోరుకుంటే ప్రత్యేక బృందం వారి ఇంటికి వెళ్లి ఓటు వేయించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు ఫారం 12డి అందజేస్తే వాటిని ఆమోదించి మే 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఇంటివద్దనే ఓటు వేయించుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో 85 ఏళ్లు నిండిన వారు 1333 మంది, 40 శాతం కంటే ఎక్కువ వున్న దివ్యాంగులు 3064 మంది ఫారం 12డి దరఖాస్తు చేశారని చెప్పారు. వారందరికీ ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

రేపటి నుంచి స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్ ఉచిత శిక్షణ

భీమవరం: వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి హైస్కూల్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు సోమవారం విలేకరులకు చెప్పారు. పట్టణంలోని డీఎన్నార్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్లో మే 3వ తేది వరకు ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి 10.30 వరకు తరగతులుంటాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరుకావాలని ప్రసాదరాజు తెలిపారు.

రేపటి నుంచి పాఠశాలలకు సెలవులు

పాలకోడేరు: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 24వ తేదీ నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటిస్తున్నట్లు పాఠశాల విద్యా కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందాయని ఎంఈవో-1 పెన్మెత్స వెంకట శివ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని తెలియజేశారు.

టీడీపీ, జనసేనలకు తగిన బుద్ధి చెబుతాం


రాజీనామా పత్రాలతో ఎన్నార్పీ అగ్రహారం వలంటీర్లు


కోళ్ళపర్రు గ్రామంలో రాజీనామా చేసిన వలంటీర్లు

ఎన్నార్పీ అగ్రహారంలో 10 మంది వలంటీర్ల రాజీనామా

ఉండి: మా సేవలను గుర్తించకపోగా మాపై నిందలు వేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని, ఇక మేమంతా మా జగనన్నతోనే ఉంటాం అంటూ ఎన్నార్పీ అగ్రహారం గ్రామానికి చెందిన 10 మంది వలంటీర్‌లు సోమవారం రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారానే భయంకరమైన కరోనా నుంచి రాష్ట్ర ప్రజలను వేగంగా కాపాడుకోగలిగామని అన్నారు. పింఛన్ కోసం నానాపాట్లు పడి ప్రాణాలు కోల్పోయే ఆవేదన నుంచి వృద్ధులు, దివ్యాంగులు, మహిళలను ప్రతినెలా ఒకటో తేదీనే వారికి పింఛన్ అందించి వారిని కాపాడుకుంటున్నామన్నారు. ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం వచ్చినా అవినీతికి తావులేకుండా నేరుగా అర్హులకు అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ ద్వారా సేవలందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలమ వారధిగా ఉండి ఎన్నో సేవలు అందిస్తున్న వలంటీర్లను రాజకీయ లబ్ధి కోసం టీడీపీ, జనసేనలు దారుణంగా కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తామంతా వలంటీర్ పదవులకు రాజీనామా చేసి జగనన్నను గెలిపించుకునేందుకు ప్రజల ముందుకు వెళుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో గలావిల్లి ధనుంజయ, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ఆకివీడు మండలంలో 31 మంది రాజీనామా

ఆకివీడు: వలంటీర్ల వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు కూటమికి బుద్ధి చెప్పేందుకే తామంతా రాజీనామా చేస్తున్నామని పలువురు వలంటీర్లు తెలిపారు. మండలంలోని కోళ్ళపర్రు, ఆకివీడు, చినమిల్లిపాడు, అయిభీమవరం, మందపాడు, పెదకాపవరం గ్రామాలకు చెందిన 31 మంది సోమవారం రాజీనామా పత్రాల్ని ఎంపీడీఓ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అమలుజేసిన సంక్షేమ పథకాల్ని ప్రజలకు నిస్వార్థంగా, అవినీతి రహితంగా అందజేశామని, తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా ఎన్నికల్లో తాము ప్రచారం చేస్తామని వారు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి


స్థానిక సాలిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, నాయకులు


తాళ్లకోడు జగనన్న కాలనీలో ఇంటింట ప్రచారంలో వార్డు కౌన్సిలర్లు

ఆకివీడు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి పట్టం కట్టాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి కోరారు. స్థానికంగా పలు వార్డుల్లో సోమవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింట ప్రచారంలో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తాళ్లకోడులోని జగనన్న కాలనీల్లో 20వ వార్డు కౌన్సిలర్ మోటుపల్లి కుమారి, 19వ వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగు ఇంటింట ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. సాలిపేటలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబటి రమేష్, ముస్లిం వీధిలో కోఆప్షన్ సభ్యులు ఎండీ జక్కీ, సంతపేటలో కౌన్సిలర్ తిరుమారెడ్డి మాధవి, జగన్ ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రచారాల్లో ఆర్బీకే చైర్మన్ కేశిరెడ్డి దుర్గారావు, జోగి నాగరాజు, ఎస్కే.మాబూ, కుంచాడ బాబ్జీ, గంటా సుబ్బారావు, బందారు వెంకటరత్నంనాయుడు, తిప్పా దుర్గా భవానీ, శ్రీనివాస్, వాడపల్లి వీరూ, రాజీనామా చేసిన పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


దేనబోయిన రమ్య (575), యండగండి


బోడా సుభాషిణి (573), యండగండి


అవురు లిఖిత (572), కాళ్ల


వైఎస్ఎస్.వైష్ణవి (576) ఆకివీడు

ఉండి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 500 మార్కులు పైబడి 20 మంది విద్యార్థులు సాధించారు. వీరిలో యండగండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏడుగురు కాగా ఉండి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 5గురు, చెరుకువాడ జెడ్పీ నుంచి ముగ్గురు, ఎన్నార్పీ అగ్రహారం నుంచి ఇద్దరు, మహదేవపట్నం నుంచి ఒకరు 500 పైబడి మార్కులు సాధించారు. యండగండి ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన దేనబోయిన రమ్య 575, బోడా సుభాషిణి 573, ఎం.గణేష్ విజయకుమార్ 569 మార్కులు సాధించి మండలస్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించారు. అలాగే నాలుగు, ఐదు స్థానాల్లోను టీ సీగదీపిక 563, కే రేవతి 563 యండగండి విద్యార్థులే నిలవడం గమనార్హం. మండలవ్యాప్తంగా 82.83 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జ్యోతి తెలిపారు. మొత్తం 466 మంది పరీక్షలకు హాజరుకాగా 386 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

కాళ్లలో 82 శాతం ఉత్తీర్ణత

కాళ్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కాళ్ల మండలం 82 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో 9 జెడ్పీ, 2 ప్రైవేట్ హైస్కూళ్లకుగాను 618 మంది పరీక్షలకు హాజరుకాగా 508 మంది ఉత్తీర్ణులయ్యారు. కాళ్ల హైస్కూల్ విద్యార్థిని అవురు లిఖిత 572 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. తనకు ఇంజనీర్ కావాలనేది లక్ష్యమని ఆమె తెలిపింది.

పెదకాపవరంలో నూరు శాతం ఉత్తీర్ణత

ఆకివీడు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆకివీడులోని పులవర్తి లక్ష్మణస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వైఎస్ఎస్.వైష్ణవి 576 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. అయిభీమవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.కావ్య 553 మార్కులతో ద్వితీయ స్థానం, ఆకివీడులోని సరోజినీనాయుడు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని నందం భవానీ 551 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. మండలంలోని పెదకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ చెప్పారు. మండలవ్యాప్తంగా 607 మంది పరీక్షలకు హాజరుకాగా 404 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

గొరగనమూడిలో నూరుశాతం ఉత్తీర్ణత


ఎం జస్వంత్, 579 మార్కులు

పాలకోడేరు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శృంగవృక్షం హైస్కూల్ విద్యార్థి ఎం.జస్వంత్ 579 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. వేంద్ర హైస్కూల్‌కు చెందిన రేలంగి రాజా లోకేష్ 568 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, మోగల్లు పీబీవీఎస్ఎన్ మూర్తి 563 మార్కులతో తృతీయ స్థానం సాధంచారు. మండలంలో మొత్తం 640 మంది పరీక్షలకు హాజరుకాగా 490 మంది ఉత్తీర్ణత సాధించారు. గొరగనమూడి హైస్కూల్‌లో నూరుశాతం ఉత్తీర్ణత శాతం నమోదుకగా కోరుకొల్లు సర్దార్ దండు నారాయణరాజు హైస్కూల్ కేవలం 36 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం నమోదైంది.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


కొణితివాడలో మాట్లాడుతున్న కవురు శ్రీనివాస్

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కొణితివాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని సోమవారం ఆయన మాట్లాడారు. నవరత్నాల పేరుతో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున గ్రామాల్లో జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పురోభివృద్ధి కొనసాగిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గ్రంధి సాగర్, వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఉప సర్పంచ్ నాగరాజు వెంకట శ్రీనివాస రాజు, బీశెట్టి లక్ష్మి, నాగరాజు పద్మ కళ, పెంటకోటి సైదేశ్వరరావు, నాగరాజు వెంకట గోపాలకృష్ణం రాజు, బీశెట్టి కోటేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో ఆణిముత్యాలు


జుత్తిగ లలిత, కొవ్వాడ అన్నవరం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సర్కారు పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 639 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 525 ఉత్తీర్ణత సాధించారు. కొవ్వాడ అన్నవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జుత్తిగ లలిత 573 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. దిరుసుమర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న కాపు శెట్టిపూర్ణ చంద్రిక 569 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. తుందుర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బెల్లపు భార్గవి 567 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది.

చర్చి నిర్మాణానికి రూ.30 వేల ఆర్థిక సహాయం


చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

యలమంచిలి: నారినమెరక గ్రామంలో చర్చి నిర్మాణానికి గుంపర్రు పంచాయతీ కడిమిపుంతకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, కారుణ్య వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ తుంగా నాగేశ్వరరావు సోమవారం రూ.30 వేలు ఆర్థిక సహాయం చేశారు. పాలకొల్లు-దొడ్డిపట్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన నారినమెరక గ్రామ పరిధిలో చర్చి నిర్మాణం చేపట్టారు. నిధుల కొరత వలన చర్చి నిర్మాణ పనులు వేగంగా జరగడం లేదు. ఈ నేపథ్యంలో చర్చి నిర్వాహకులు పెసంగి సుబ్రహ్మణ్యం, కొల్లు పేతురు, ఇంజేటి శ్రీనులు సోమవారం నాగేశ్వరరావును కలిసి చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం కావాలని కోరగా ఆయన వెంటనే స్పందించి రూ.30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు సహాయం చేసిన నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

